# గురువింద

ఏమే అండాలూ ఏమిటీ సంగతులు, నల్ల పూసైనావు, ఇంతకీ కొత్త కోడల పిల్ల ఏమంటున్నది అన్నట్టు ఎవరూ కనపడరేమి!

ఎన్నాళ్ల నుంచో నాకైతన్నైనా తిప్పక ఫైగా నన్నే మాటలంటున్నావే రాంబాయి' అంటూ మంచము మీద నుంచి లేచి కూర్చున్నది

రాంబాయమ్మ భారీ శరీరాన్ని వూపుకుంటూ వచ్చి అండాలమ్మ ప్రక్కనే కూర్చుంది

ఆఁ పెద్దోడి దగ్గరికి వెళ్లానే ఆ కోడలు ముండ సరిగ్గా చూస్తుందా చస్తుందా దానికి నాకు మొదటి నుంచి పడి చావదు కదా, అయినా నీకు తెలియనిదా, ఏమిటి! దాని దగ్గర ఇమడలేక నిన్ననే చిన్నోడి దగ్గరకు వచ్చా, ఇక వాడికీ పెండ్లై అదీ అట్లానే తగలడితే నా గతేమిటో ఏమో ఇంతకీ నీ కోడలు సంగతి ఏమిటి?'

ఆఁ . దీని సంగతే అడగొచ్చావ్, వచ్చి మూడు నెలలైనా కాలేదు కొమ్ములు మొలిసాయనుకో గొన్ని తోలు బొమ్మలా ఆడిస్తుంది కొంగున కట్టుకుని తిరుగుతుంది తెచ్చింది బోడి కట్నం లక్ష

అదేమిటే అప్పుడు మొత్తం అయిదారు లక్షలు ముట్టాయన్నావు కదూ!'

'వాళ్లమ్మా బాబూ తెలివి తక్కువ వాళ్లను కొన్నావా క్యాష్ అంతా దాని పేరు మీదే బేంకలో తగలేసారు

"పోనీలేవే 'వెధవ డబ్బు నిన్నైనా సరిగా చూస్తుందా?"

"అయ్యో! రాత, నాకంత అదృష్టం



నూతలపాటి పద్మసదాశివరావు




# గురువింద

కూడానా... నీకు తెలుసుగా నా సంగతి ... కుడి కాలికి పక్షవాతం దెబ్బ వచ్చింది. పనిమనుషులు లాభం లేదు. ఏదో మన మనిషిగా వుంటుందనేగా, పసివాడైనా పెండ్లి చేసాను ... ఏం, మందు పెట్టిందో ఏమోగాని, 'నా సంగతే మరచాడనుకో ...' 'దాని మత్తులో పడిపోయాడు' ..."

"ఆఁ ... మామూలేనే అండాలూ, నేను చెప్పానుగా నా కోడలు గురించి ఇన్నాళ్ళు, ఇప్పుడిక నీవు ... మన కాలంలో అత్తయ్యలను ఎంత గౌరవించేవాళ్ళం ... ఎలా చూసుకొనే వాళ్ళం ... కాకపోత్తే నాకా అదృష్టం లేకనే కాపురానికి వెళ్ళిన రెండో రోజే మా అత్తగారు కాలధర్మం చేసారు కాని ..." అంటూ వాపోయింది రాంబాయమ్మ.

ఇంతలో ఆటో ఆగిన శబ్దం విని ... ఇద్దరూ గేటు వైపు చూసారు ...

అండాలమ్మ ఏకైక ముద్దుల కూతురు సూట్‌కేస్‌తో ధుమ, ధుమలాడుతూ ... గేటును విసురుగా నెట్టుకుంటూ పెద్ద పెద్ద అంగలతో అండాలమ్మను చేరి సూట్‌కేస్ మూలకు గిరాటేసి ఏడ్వ(?)ందుకున్నది.

"ఏందమ్మా ... జయా, ఏమైయిందే ... ఏమిటీ ఈ ఏడుపు ..."

"అమ్మా ఇక నేను ఆ ఇంట్లో ఉండనే, ఆ చచ్చు దద్దమ్మతో కాపురం చెయ్యలేను ... ప్రతి చిన్నదానికి అమ్మ, అమ్మ అంటాడు, ప్రతి దానికి ఆమెనే వెనకేసుకొస్తున్నాడు ... అందుకే అలిగి, చెప్పా పెట్టకుండా వచ్చేసానే ..."

"మంచి పని చేశావ్ తల్లి ... లేకపోతే ఆ రాక్షసి ముండ చేతిలో పడి చచ్చేదానివే ... రెండు లక్షలు పోసి కొన్నాం, చచ్చు వెధవని, తల్లి చాటు బిడ్డడని తెలిస్తే చిల్లి గవ్వన్నా ఇచ్చేదాన్ని కాదు. చీపిరి తిరగేసేదాన్ని ... ఎన్ని దొంగ కబుర్లు చెప్పి నా బిడ్డను చేసుకొన్నారో ..."

"పోనీలేవే ... లేమ్మాలే ... నా బంగారు తల్లివి కదూ, ఎలా చిక్కిపోయావో చూడు, నల్ల కొప్పేసి వజ్రంలా వుండేదానివి 'పెంకులా' అయ్యావ్ ...

లే తల్లి ... స్నానం చేసి ఎంగిలిపడు. లంకణాలు చేసిన దానిలా వున్నావ్ ... 'అవసరం వస్తే వాడే మనింట్లో పడి వుంటాడులే ..."

రాంబాయమ్మ బుగ్గమీద వేలు వేసుకొని మరీ వింటున్నది.

"ఏం చెప్పమంటావే రాంబాయి ... ఆడపిల్ల తల్లి కష్టాలు ... నీకిద్దరూ మొగపిల్లలే ..."

రాంబాయమ్మకు ఏం ... చెప్పాలో అర్థంకాలేదు.

అప్పుడుదాకా వీళ్ల సంబాషణ ఆలకిస్తూ కూర్చున్న కుక్క మాత్రం అర్థమైనదానిలా చెవులు విదిల్చి అక్కడ నుంచి కదిలింది □